WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల సమస్యలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వృత్తి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231867, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్
మంగళవారం 24 సెప్టెంబర్ 2024
పేజీలు :8
హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం



# కేసీఆర్ వ్యూహాత్మక మౌనంపై చర్చ

## ఇప్పుడు కాకపోతే ఎప్పుడు

కేసీఆర్ నోటి నుంచి వచ్చే మాటలు తూటాల్లా పేలుతాయి. ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తాయి. అచ్చమైన తెలంగాణ మాండలికంతో చేసే కామెంట్స్ ముచ్చెమటలు పట్టిస్తాయి. అన్నింటికీ మించి తెలంగాణ ప్రజలకు నచ్చుతాయి. కానీ ఆ మాటలు వినబడి దాదాపు ఐదు నెలలు కావస్తోంది. ఆయన కనిపించడం లేదు. ఆయన మాట వినిపించడం లేదు. కారణం ఏంటి? కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని భావిస్తున్నారా? లేకుంటే వ్యూహాత్మకమా? ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ లో ఇదే ఆసక్తికరమైన చర్చ.తెలంగాణ రాకముందు ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో కేసీఆర్ తన ప్రసంగాలతో రాష్ట్ర ప్రజానీకాన్ని ఆకట్టుకోగలిగారు. -2లో

# ఫోన్ ట్యాపింగ్ లిస్ట్‌పై క్లారిటీ



ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 4 నెలల కాలవ్యవధిలోనే 4,500 ఫోన్లు ట్యాప్ చేసినట్టు అధికారులు గుర్తించారు. అందులో 80 శాతానికి పైగా ఎయిర్‌టెల్ కస్టమర్లే ఫోన్లు ఉన్నట్టు తెలిసింది. ఎయిర్‌టెల్ సర్వీస్ ప్రొవైడర్‌కు సంబంధించిన డేటా మొత్తాన్ని ప్రణీత్ రావు ధ్వంసం చేశారు. కాంగ్రెస్‌కు చెందిన కీలక నాయకుల ఫోన్లను ట్యాప్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు 15 రోజుల ముందు నుంచి కాంగ్రెస్‌కు చెందిన 90 మంది ఫోన్లను ప్రణీత్ రావు ట్యాప్ చేశారు. అప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు, మిత్రులు, అనుచరుల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్టు బయటపడింది. -2లో

# కేసీఆర్ వ్యూహాత్మక మౌనంపై చర్చ

కేసీఆర్ నోటి నుంచి వచ్చే మాటలు తూటాల్లా పేలుతాయి. ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తాయి. అచ్చమైన తెలంగాణ మాండలికంతో చేసే కామెంట్స్ ముచ్చెమటలు పట్టిస్తాయి. అన్నింటికీ మించి తెలంగాణ ప్రజలకు నచ్చుతాయి. కానీ ఆ మాటలు వినబడి దాదాపు ఐదు నెలలు కావస్తోంది. ఆయన కనిపించడం లేదు. ఆయన మాట వినిపించడం లేదు. కారణం ఏంటి? కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని భావిస్తున్నారా? లేకుంటే వ్యూహాత్మకమా? ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ లో ఇదే ఆసక్తికరమైన చర్చ.తెలంగాణ రాకముందు ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో కేసీఆర్ తన ప్రసంగాలతో రాష్ట్ర ప్రజానీకాన్ని ఆకట్టుకోగలిగారు. ఆయన సభలో మాట్లాడబోతున్నారంటే అందరూ టీవీల ముందు కూర్చునే పరిస్థితి ఉండేది. అలా.. ఉద్యమం చేసే చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టగలిగారు. ఇక రాష్ట్రం ఏర్పాటు నుంచి దశాబ్దకాలం పాటు ఆయన పార్టీకి తిరుగులేకుండా పోయింది. ఏ ఎన్నిక వచ్చినా కూడా గులాబీ జెండానే రెపరెపలాడింది. అటు.. ప్రభుత్వంలోనూ తిరుగులేని నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగారు. దశాబ్ద కాలం పాటు అటు పార్టీలోనూ.. ఇటు ప్రభుత్వంలోనూ ఆయన చెప్పిందే నడిచింది.దశాబ్ద కాలం పాటు ముఖ్యమంత్రిగా కొనసాగిన కేసీఆర్.. మొన్నటి ఎన్నికల్లో అనూహ్యంగా పదవి కోల్పోవాల్సి వచ్చింది. దాంతో అప్పటి నుంచి ఆయన ప్రజల్లోకి వచ్చిన దాఖలాలు లేవు. ఆయనకు సంబంధించిన ఫామ్‌హౌజ్‌లోనే కాలం గడుపుతున్నారు. నేతలతో సమీక్షలైనా.. ఎవరైనా కలవాలన్నా.. అంతా అక్కడే. అంతే తప్పితే ఇంతవరకు బయట కనిపించ లేదు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా కూడా ఒకటే చర్చ జరుగుతోంది. కేసీఆర్ మళ్లీ ఎప్పుడు ప్రజల్లోకి వస్తారా..? అని. అయితే.. రాజకీయ చాణక్యుడిగా పేరున్న కేసీఆర్.. ఇలా ప్రజల్లోకి రాకుండా ఉండిపోవడం పైనా పలు కారణాలు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇదంతా ఆయన రాజకీయ చతురతలో భాగమేనని ఆయన అభిమానులు అంటున్నారు.మరోవైపు.. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి పది నెలలు కావస్తోంది. ఇచ్చిన హామీలను ఆ పార్టీ అమలు చేయడం లేదని బీఆర్ఎస్ నేతలు చాలా సందర్భాల్లో ఆరోపిస్తూ వచ్చారు. రైతులకు ఇచ్చిన హామీలను సగం వరకే తీర్చారని, ప్రజల హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని అంటున్నారు. అయితే.. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపైనా ఇంతవరకు కేసీఆర్ మాట్లాడలేదు. ముందు నుంచీ సైలెంటుగానే ఉండిపోయారు. రైతుబంధు, రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందంటూ పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినా.. కేసీఆర్ మాత్రం ఎలాంటి ప్రకటన చేయలేదు. సీనియర్ నేతగా, ముఖ్యమంత్రిగా చేసిన అనుభవంతో తమ ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరినప్పటికీ కేసీఆర్ మౌనంగానే ఉండిపోయారు.కాంగ్రెస్ కొలువుదీరినప్పటి నుంచి బీఆర్ఎస్ హయాంలో జరిగిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలుగులోకి తీసుకొస్తోంది. వాటిని మీద విచారణలు నడుస్తున్నాయి. ఆ విచారణ పూర్తయ్యే వరకు ఇలా సైలెంటుగా ఉండిపోవడమే మంచిదని ఆయన భావిస్తున్నారా..? అనే టాక్ సైతం నడుస్తోంది. ఇప్పటికే కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ రిటైర్డు జస్టిస్‌తో విచారణ చేపట్టింది. అలాగే జీఎస్టీ స్కామ్ పైనా విచారణ జరుగుతోంది. ఇంకా గొర్రెల స్కీమ్‌పైనా ఆరోపణలు వచ్చాయి. ఇటీవల మరో మంత్రి.. మిషన్ భగీరథలోనూ రూ.20వేల కోట్ల అక్రమాలు జరిగాయంటూ ఆరోపించారు. అయితే.. ఎంతసేపూ ప్రభుత్వం బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచాలని ప్రయత్నిస్తున్న తరుణంలో వాటికి దీటైన బదులివ్వాలని కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లోనే ఉండి వ్యూహరచన చేస్తున్నారని ఆయన అనుచరులు చెప్తున్నారు. మరికొద్ది రోజుల్లోనే ప్రజాక్షేత్రంలోకి అడుగుపెడుతారని అంటున్నారు. మరోవైపు.. ఆయన రాకకోసం కింది స్థాయి కార్యకర్తల నుంచి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు అంతా కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. అలాగే.. పార్టీలకతీతంగా ఉన్న అభిమానులు సైతం ఆయన తొరగా బయటకు రావాలని ఆకాంక్షిస్తున్నారు. పెద్దాయన రావాలి.. మళ్లీ పార్టీకి ఊపు తీసుకురావాలని కోరుతున్నారు.

## పువ్వులనే దైవాలుగా పూజించే పండుగ..

దేవుళ్లను పువ్వులతో పూజించడం సహజం. కానీ పువ్వులనే దేవుళ్లుగా కొలిచే పండుగ ఒకటి ఉంది. అదే మన తెలంగాణ బతుకమ్మ పండుగ. ఇలా పువ్వులను పూజించే సంస్కృతి బహుషా ప్రపంచంలో ఎక్కడా ఉండకపోవచ్చు. మరికొద్ది రోజుల్లో తెలంగాణలో బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ ఉద్యమ కాలంలో పాటకు ఎంత ప్రాధాన్యం ఉండేదో.. బతుకమ్మకు కూడా అంతే ప్రాధాన్యం ఉండేది. తెలంగాణ అస్తిత్వ పోరాట చిహ్నంగా 'బతుకమ్మ' మారిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అంతటి ప్రాధాన్యం కలిగిన బతుకమ్మ గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం..

ప్రతి ఏటా ఈ బతుకమ్మ పండుగ సమీపించే సమయానికి ప్రకృతి అంతా పూలవనంగా మారుతుంది. ప్రకృతిలో సేకరించిన పూలను ప్రకృతికే సమర్పించుకోవాలనే ఉద్దేశంతో బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తారు. నిత్యనూతనమై తెలంగాణ వాకిట్లో సిరులొలికించే ప్రకృతి పండుగ బతుకమ్మను మహిళలు భక్తి పారవశ్యంతో జరుపుకోవడం ఆనవాయితీ. శీతాకాలపు తొలిరోజుల్లో వచ్చే ఈ పండుగ వేళ వర్షాలతో జలాశయాలు కళకళలాడుతుంటాయి. రకరకాల, రంగురంగుల పువ్వులు వికసించి కనువిందు చేస్తుంటాయి. గునుగుపూలు, తంగేడు పూలు ఎక్కడ చూసినా విరబూసి ఉంటాయి. బంతి, చేమంతి, నందివర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సీజన్. సోంపు పూలు, టేకు పూలు కూడా ఇదే సీజన్‌లో లభిస్తాయి. గుమ్మడి, కట్లాయి, అల్లీపూలు ఇదే సమయంలో విరబూస్తాయి. అశ్వయుజ మాసం పెత్రమాస (మహాలయ అమావాస్య, పితృ అమావాస్య) తో బతుకమ్మ వేడుకలు ఆరంభమవుతాయి. అష్టమి వరకు కొనసాగే ఈ పండుగలో కేవలం ఆచారమే కాదు.. శాస్త్రీయత కూడా దాగి ఉంది. కొత్త బట్టలు ధరించి, ఇత్తడి తాంబూలంలో గుమ్మడి ఆకులు పరిచి, వాటిమీద తంగేడు పూలు పేరుస్తారు. తర్వాత గునుగు, బంతి, చామంతి, అడవి చామంతి, ముత్యాల పువ్వు, రుద్రాక్ష, నీల గోరింట, పట్టుకుచ్చులు, కట్ల, బీర పువ్వులను బతుకమ్మలను పేర్చడంలో వినియోగిస్తారు. బతుకమ్మకు వాడే పువ్వులన్నీ ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. తంగేడు పూలు గొంతు, మూత్ర సంబంధిత సమస్యలకు ఔషధంగా పనిచేస్తాయి. గునుగు పువ్వు యాంటీ డయేరియా, యాంటీ డయాబెటిక్ లక్షణాలు కలిగి ఉంటుంది. బంతి పువ్వు క్రిమిసంహారిణి, దోమలను నివారించే శక్తికలిగి ఉంటుంది. చామంతిని కాలిన గాయాలకు, దెబ్బలకు, కంటి సంబంధిత రోగాలకు, జీర్ణానికి ఔషధంగా వాడతారు. ఇది యాంటీ బ్యాక్టీరియా లక్షణాలు కలిగి కాలుష్య కారకాలైన బెంజిన్, అమ్మోనియా వాయువులను పీల్చుకుని గాలిని శుద్ధి చేస్తుంది. ఇలా బతుకమ్మ పేరిట వాడే ప్రతీ పువ్వుకు అనేక ఔషధ గుణాలున్నాయి. ఈ పువ్వులన్నింటినీ గోపురంలా పేర్చాక పైన గుమ్మడి పువ్వు గొడుగు పెడతారు. తమల పాకులో పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి పక్కనే దీపం వెలిగిస్తారు. పసుపు శుభసూచకం. అంతేకాదు క్రిమి సంహారిణి కూడా. ఇక దీపం జ్ఞానానికి సంకేతం. అది గాలిని శుద్ధి చేస్తుంది. క్రిములను హరిస్తుంది. బతుకమ్మల్లోని పూలకున్న ఔషధగుణాలు నిమజ్జనం సందర్భంగా నీటిని శుద్ధి చేసి, నీటి ద్వారా వచ్చే రోగాలను హరిస్తాయి. తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ పండుగలో ఎన్నో విశిష్టతలు దాగి ఉన్నాయి. ఆడపడుచులు తమ మనోభావాలను పాటల ద్వారా వెల్లడిస్తారు. సంతోషాన్ని అడుగులు, చప్పట్ల ద్వారా ప్రదర్శిస్తారు. స్త్రీల సౌందర్య ఆరాధనం, అలంకార నైపుణ్యం, కళాత్మక దృష్టి, బతుకమ్మను పేర్చడంలో ఉట్టిపడుతుంది. పండుగలో తల్లి బతుకమ్మ, పిల్ల బతుకమ్మలు పేర్చడం ద్వారా తల్లి పక్కనే పిల్ల ఉండాలనే స్త్రీమాతృ హృదయం ఎలాంటిదో అవగతమవుతుంది. త్రికోణం స్త్రీకి సంకేతం. త్రికోణం (పిరమిడ్ ఆకారం) లోని పసుపు ముద్ద సంతాన, సౌభాగ్య ప్రదాయిని అయిన గౌరీదేవికి చిహ్నమని పూర్వీకులు ఆడపడుచులకు అర్థమయ్యే రీతిలో చెబుతుంటారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ సాయంత్రం ఇంటి ముందు కానీ, వీధిలో కానీ, దేవాలయంలో కానీ, చెరువు దగ్గర కానీ, వాగు దగ్గర కానీ ఆడపడుచులంతా చేరి బతుకమ్మలను మధ్యలో పెట్టుకుని పాటలు పాడతారు. ఒకరు పాట చెబుతుంటే మిగతా మహిళలు వంతపాడుతారు.

## ఫోన్ ట్యాపింగ్ లిస్ట్‌పై క్లారిటీ

హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 4 నెలల కాలవ్యవధిలోనే 4,500 ఫోన్లు ట్యాప్ చేసినట్టు అధికారులు గుర్తించారు. అందులో 80 శాతానికి పైగా ఎయిర్‌టెల్ కస్టమర్లే ఫోన్లు ఉన్నట్టు తెలిసింది. ఎయిర్‌టెల్ సర్వీస్ ప్రొవైడర్‌కు సంబంధించిన డేటా మొత్తాన్ని ప్రణీత్ రావు ధ్వంసం చేశారు. కాంగ్రెస్‌కు చెందిన కీలక నాయకుల ఫోన్లను ట్యాప్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు 15 రోజుల ముందు నుంచి కాంగ్రెస్‌కు చెందిన 90 మంది ఫోన్లను ప్రణీత్ రావు ట్యాప్ చేశారు. అప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు, మిత్రులు, అనుచరుల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్టు బయటపడింది. ట్యాపింగ్‌కు పాల్పడిన సమాచారాన్ని మొత్తం కూడా ప్రణీత్ రావు ధ్వంసం చేశారు. టోటల్‌గా 340 జీబీల సమాచారాన్ని ఆయన ధ్వంసం చేసినట్టు తెలిసింది. ఈ ఫోన్ ట్యాపింగ్‌కు గురైన వారి జాబితాలో బీజేపీ నాయకుడు ఈటెల రాజేందర్ పేరు కూడా ఉన్నది. ఈటెల రాజేందర్ ఫోన్‌తోపాటు ఆయన గన్‌మెన్, పీఆర్వో, సెక్యూరిటీ సిబ్బంది ఫోన్లు కూడా ట్యాపింగ్‌కు గురయ్యాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీలో ఇన్‌స్పెక్టర్‌గా చేసిన ప్రణీత్ రావు ప్రధాన నిందితుడిగా ఉన్నారు., ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమంతా.. ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు కనుసన్నల్లో జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న భుజంగరావు, తిరుపతయ్య, ప్రణీత్ రావులు కీలక వివరాలు వెల్లడించారు. ట్యాపింగ్ చేసిన పరికరాలను, డేటాను ధ్వంసం చేసినట్టు ప్రణీత్ రావు తెలిపారు. ఇక ఈ వ్యవహారం గులాబీ బాస్ ఆదేశాలతో జరిగిందని, ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన ప్రభాకర్ రావు పకడ్బందీగా ఈ పని చేయించారని నిందితులు విచారణలో తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ చేయడానికి ఎస్ఐబీ అధికారుల్లో తమకు తెలిసిన.. తమకు నమ్మకస్తులైన అధికారులతో ఈ పనులు చేయించారని వివరించారు. ఇక ఫోన్ ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని బ్లాక్ మెయిలింగ్ కూడా చేశారని, బ్లాక్ మెయిలింగ్, ఎక్స్‌టార్షన్ కోసం కొందరు సీఐడీ అధికారులను ఉపయోగించినట్టు విచారణలో తేలింది. ముఖ్యంగా రాష్ట్ర ఎన్నికల సమయంలో ప్రత్యర్థి పార్టీల నాయకుల నుంచి డబ్బులను సీజ్ చేయడం, ముందస్తుగా సమాచారాన్ని తెలుసుకుని ఆ రూట్‌లో వెళ్తున్న డబ్బును పట్టుకోవడం వంటివి చేసినట్టు నిందిత అధికారులు దర్యాప్తులో పేర్కొన్నారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కాకమీదికి వచ్చినప్పుడు ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు ఇక్కడ లేరు. ఆయన వైద్య చికిత్స నిమిత్తం అమెరికా వెళ్లినట్టు సమాచారం ఇచ్చారు. త్వరలోనే తాను తిరిగి వస్తానని చెప్పారు. కానీ, ఆయన చెప్పిన సమయం గడిచినా రాలేదు. అక్కడి నుంచి హైకోర్టునూ ఆశ్రయించి అరెస్టు చేయకుండా రక్షణ కల్పించాలని కోరారు. కానీ, న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తిరస్కరించింది. ముందుగా ఇక్కడికి వచ్చి విచారణ ఎదుర్కోవాలని సూచించింది. ఆ తర్వాత కూడా ప్రభాకర్ రావు తెలంగాణకు తిరిగి రాలేదు.ఆయనను స్వదేశానికి తీసుకురావడానికి ఇంటర్‌పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో అసలు దోషులు ఎవరనేది తేలాలంటే ప్రభాకర్ రావును ఇండియాకు రప్పించాల్సిందే అనే అభిప్రాయానికి పోలీసులు వచ్చినట్టు తెలుస్తున్నది. ఆధారాలన్నింటినీ ధ్వంసం చేసిన నేపథ్యంలో ప్రభాకర్ రావును దర్యాప్తు చేయడం కీలకంగా మారింది. ఆయనను తిరిగి స్వదేశానికి రప్పించడానికి రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని, ఇందుకు సంబంధించిన పనుల్లో పోలీసులు మునిగిపోయినట్టు తెలిసింది.

# గ్రీవెన్స్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారించాలి

**– బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారించాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 23, హెల్త్ సానిటేషన్ 06, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 05, టౌన్ ప్లానింగ్ 43, ఎలక్ట్రికల్ 02 మొత్తం 79 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సి ఎం హెచ్ ఓ డా.రాజేశ్, బయలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్ ఓ రమేష్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, డి సి పి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టి ఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శ



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 23( ప్రజాజ్యోతి) :**

జనగామ జిల్లా కేంద్రానికి చెందిన సిఐటియు జిల్లా అధ్యక్షుడు బొట్ల చిన్న శ్రీనివాస్ అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి పలువురు నాయకులతో కలిసి మృతుని నివాసానికి వెళ్లి శ్రీనివాస్ మృతదేహంపై ఎర్ర జెండా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ కార్మికుల పక్షాన ఎన్నో ఏళ్లుగా నిలబడి పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు.ఆయన మరణం కార్మిక లోకానికి తీరని లోటు అని అన్నారు. పరామర్శించిన వారిలో జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్దన్, యాకూబ్,బొట్ల పెద్ద శీను తదితరులు ఉన్నారు.

# ఉర్సు దసరా ఉత్సవ కమిటీ సర్వసభ్య సమావేశం

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సు గుట్ట రంగలీల మైదానం కరీమాబాదులో దసరా ఉత్సవ కమిటీ ప్రతిఏటా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంది. అందులో భాగంగా 2024 దసరా ఉత్సవాల గూర్చి సోమవారం దసరా ఉత్సవ కమిటీ సర్వసభ్య సమావేశం కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు అధ్యక్షతన కరీమాబాదు లోని ఆదర్శ ట్రస్ట్ భవన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు మాట్లాడుతూ, గత ఏడాది సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలకు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వం ఎలాంటి ఏర్పాట్లు చేయకున్నా, దాతల సహకారంతో దసరా ఉత్సవ కమిటీనే సొంత ఖర్చులతో నిర్వహించింది అని తెలిపారు. ఈ యేడాది నిర్వహించే ఉత్సవాలకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్న గౌడ్, సహాయ కోశాధికారి శివమూర్తి, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, నాగపురి రంజిత్ గౌడ్, పొగాకు సందీప్, సహాయ కార్యదర్శులు సుంకరి సంజీవ్, పూజారి అజయ్, బొల్లం రాజు, కార్యదర్శులు నాగపురి మహేష్, కత్తెరసాల వేణు, వడ్నాల శ్రీను, నరిగే శీను, సభ్యులు బిట్ల క్రాంతి, గట్టు రమేష్, బత్తిని రవిచంద్ర, నాగపురి నాగరాజు, పార్వతీ కృష్ణంరాజు, వంశీ, వినయ్, రాజశేఖర్, బైరగోని మనోహర్, శ్రీరాముల చరన్, ఎలగందుల కృష్ణమూర్తి, గట్టు బాలసాయి, మహేష్ లు పాల్గొన్నారు.

# కొమ్మూరి ప్రతాపరెడ్డి పై ఆరోపణలు సరికాదు

**–జంగిటీ నరేష్ కుమార్**

**బచ్చన్నపేట సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**



జనగామ జిల్లాలో కొంతమంది సీనియర్ నాయకులు రాజకీయ స్వార్థం కోసం నియోజకవర్గంలో పెత్తనం కోసం పని కట్టుకొని ప్రతాప్ రెడ్డి పై ఆరోపణలు చేయడం సరికాదాని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి.నరేష్ అన్నారు. సోమవారం అయన బచ్చన్నపేట లో విలేకరులతో మాట్లాడుతూ.ప్రజా శ్రేయస్సుకోసం అను నిత్యం పోరాడిన వ్యక్తి ప్రతాప్ రెడ్డి అని అన్నారు. ఆయన జీవిత చరిత్ర నిలువెత్తు నిజాయితీకి నిదర్శనం,అట్లాంటి వ్యక్తి పైన గత అసెంబ్లీ ఎన్నికల్లో తృటిలో ఓడిపోయినప్పటికీ ప్రజల్లో ప్రతాప్ రెడ్డికి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక కొంతమంది స్వార్థ ప్రయోజనాలకు ఆరోపణలు చేస్తున్నారన్నారు,ఆయన యొక్క హుందాతనాన్ని దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు.స్వార్థ రాజకీయాలు ఎక్కువ నిలువని అన్నారు. మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఏ ఒక్కరోజు ప్రశ్నించని సీనియర్ నాయకులు, కోట్లాది రూపాయల నిధులు తెచ్చి చేర్యాల జనగామ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రతాప్ రెడ్డిని విమర్శించడం పనికిమాలిన చర్యన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ఓ వరం




**- మంత్రి కొండా సురేఖ**

**- 454మంది లబ్ధిదారులకు రూ.3కోట్ల 97లక్షల విలువైన చెక్కుల పంపిణీ**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**



పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకము ఓ వరము లాంటిదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. సోమవారం నగరంలోని ఎల్బీనగర్ క్రిస్టల్ గార్డెన్స్ లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్, ఖిలా వరంగల్ రెండు మండలాలకు చెందిన 454మంది లబ్ధిదారులకు సంబంధిత కార్పొరేటర్లతో కలిసి రూ.3కోట్ల, 97లక్షల 96వేల 308 రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, పురా?న్, అనిల్ కుమార్, బోగి సువర్ణ, ఉమ దామోదర్ మరియు వరంగల్ తహశీల్దార్ ఇక్బాల్, ఖిలా వరంగల్ తహశీల్దార్ నాగేశ్వర్ రావు, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిల్టర్ బెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్

– నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకున్న మేయర్

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :**
నగరపాలక సంస్థ పరిధిలోని 22వ డివిజన్ దేశాయిపేట ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫిల్టర్ బెడ్ లోని సిబ్బంది హాజరు రిజిష్టర్, వాటర్ మానిటరింగ్ సెల్, హెయిర్ బ్లోయర్, ఫిల్టర్ మీడియా, సంప్, పంప్ హౌస్ లను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ నుండి ఫిల్టర్ బెడ్ కు వచ్చే రా వాటర్ ను, ఫిల్టర్ బెడ్ లో నీటిని శుద్ధి ప్రక్రియ, క్లోరినషన్ చేసిన తదుపరి సరఫరా చేసే నీటి నాణ్యతను మేయర్ పరిశీలించారు. ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాలకు నీటి సరఫరా వేళలు పాటిస్తూ సక్రమంగా తాగునీరు అందే విధంగా ముఖ్యంగా రైల్వే గేట్



అవతలి ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డీఈ రంగారావు, రాజ్ కుమార్, ఏ.ఈ.లు కృష్ణమూర్తి, హరి, ముజమ్మిల్, హబీబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 23న బ్లాక్ డే జయప్రదం చేయాలి




**ఏటూరునాగారం,సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి) :**
ఏటూరునాగారం మండల కేంద్రంలో సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ మాట్లాడుతూ 2019లో వేతనాల కోడ్ ను, 2020లో ఐ ఆర్ కోడ్, ఓఎసెహెచ్ కోడ్, సామాజిక ఐ భద్రతా కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించింది. అంతకు ముందున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మికవర్గ హక్కులను విదేశీ – స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టింది. కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసింది. పార్లమెంట్లో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాసింది. గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్లు రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు, సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్క చేయలేదు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలోనూ వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఈ లేబర్ కోడ్లను వ్యతిరేకించినప్పటికీ బిజెపి కార్మికవర్గానికి ద్రోహం చేయడానికే నిశ్చయించుకున్నది. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ లేబర్ కోడ్లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డాయి. కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి తెస్తున్నారు. ఈ పూర్వ రంగంలో కార్మికవర్గ హక్కులకు ఉరి తాళ్ళుగా మారిన ఈ లేబర్ కోడ్లను దేశ వ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 23న "బ్లాక్ డే" పాటించాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు, పని గంటలు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులకు భంగం కల్గించే ఈ లేబర్ కోడ్లను నిరసిస్తూ కార్యక్రమం నిర్వహించారు. దేశంలో అవలంభించిన ఆర్థిక విధానాలు, వ్యూహాత్మక అమ్మకాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, నేషనల్ మానిటైజేషన్ పైప్లాన్ వంటి అనేక చర్యలతో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు బలహీనపడుతున్నాయి. ప్రభుత్వరంగాన్ని ఆధారం చేసుకొని విదేశీ, స్వదేశీ బహుళజాతి సంస్థలు లక్షల కోట్ల రూపాయలు లాభాలను ఆర్జిస్తున్నాయి. భారతదేశ స్వావలంబనను బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచింది. ప్రభుత్వ రంగం అంటే కేవలం ఆయా సంస్థల్లో పనిచేసే కార్మికుల ప్రయోజనాల కోణం మాత్రమే కాదు. ప్రభుత్వరంగం ద్వారా దేశ మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు లభ్యమవుతున్నాయి.



ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా సంస్థల వల్ల కోట్లాది ప్రజల ప్రజా ధనానికి భద్రత లభిస్తున్నది. సమాజంలో అణగారిన తరగతుల హక్కులకు సామాజిక న్యాయం కొంత మేరకు కాపాడబడుతున్నది. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడానికి 30 ఏళ్ళలో కార్మికవర్గం 21 దేశవ్యాప్త సమ్మెలు నిర్వహించింది. గడిచిన పదేళ్ళలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారాధత్తం చేస్తున్నది.నేషనల్ మానిటైజేషన్ పైప్లాన్ ప్రాజెక్ట్ 2021లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ఆస్తుల్లో కోర్ మరియు స్ట్రాటజిక్ ఆస్తులు కూడా ఉన్నాయి. వీటి పని తీరు అద్భుతంగా ఉన్నది. అయినప్పటికీ డెబ్బై ఐదేళ్ళ స్వయంకృషితో నిర్మించుకున్న ప్రభుత్వరంగాన్ని ధ్వంసం చేసేందుకు బరితెగించింది. ప్రైవేటీకరణ అంటే ప్రభుత్వరంగాన్ని ముక్కముక్కలుగా (రిటైల్గా) అమ్మకుండా నేషనల్ మానిటైజేషన్ పైప్లాన్ పథకం పేరుతో ప్రభుత్వరంగాన్నే హోల్సేల్గా అమ్మేయడానికి నిర్ణయించడం అత్యంత ప్రమాదకరం.ప్రస్తుతమున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లు గా మార్చి కార్మికుల చట్టపరమైన కనీస హక్కులను హరిస్తున్నది. వీటి వల్ల ప్రభుత్వరంగ కార్మికులు మరియు ట్రేడ్ యూనియన్లు హక్కులు కోల్పోతాయి. జీతాల పెంపుదల కోసం కార్మికులకున్న బేరసారాల హక్కులను కోల్పోయే ప్రమాదమున్నది. కొత్త ట్రేడ్ యూనియన్ల నమోదు ప్రక్రియపై తీవ్ర ఆంక్షలు విధించబడతాయి. ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రార్లకు విస్తృత అధికారాలు కల్పించబడ్డాయి. కేంద్ర లేదా రాష్ట్ర కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న ప్రస్తుత ధృవీకరణ వ్యవస్థ తొలగించబడింది. ట్రేడ్ యూనియన్ నమోదును నిర్వహించడం చాలా కష్టం. మూడు వందల కంటే తక్కువ కార్మికులు పనిచేసే పరిశ్రమలకు స్టాండింగ్ ఆర్డర్స్ వర్తించవు. ఈ విధంగా ఆచరణలో కార్మిక చట్టాల ద్వారా లభించిన అనేక హక్కులు రద్దు చేయబడతాయి. అందుచేతనే ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు ప్రభుత్వం వెంటనే ఇలాంటి ఆలోచనలు మానుకోకపోతే భవిష్యత్తులో కార్మికులు. ఉద్యోగులు. రైతులు తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా దావూద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచాల రామారావు. కూనపల్లి వెంకటేశ్వర్లు, పెయ్యల కృష్ణ.లక్ష్మయ్య, వాసం పెంటయ్య, నాయని కృష్ణ, కుందాయి లింగమూర్తి, చింతా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**తొర్రూరు, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి ):**
ప్రస్తుత వర్షాకాలంలో అక్కడక్కడ నీళ్లు నిలువ ఉండటం మూలాన దోమలు పెరిగి ప్రధానంగా మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున మన పరిసరాల పరిశుభ్రతతో పాటు నీటి నిల్వ గుంటలను సైతం తొలగించుకోవాల్సిన అవసరముందని తొర్రూరు మండలం పోలేపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు భీమా అన్నారు. సోమవారం పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య పరీక్షల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సీజనల్ గా వచ్చే జ్వరం,జలుబు మాత్రలు పాఠశాల విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు స్వాతి, శ్రీనివాసరావు, సుమలత, ఏఎన్ఎం జ్యోతి,ఆశావర్కర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ మానవజాతి మనుగడకు పెనుముప్పు




**తొర్రూరు, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి ) :**
మానవజాతి మనుగడకు పెనుముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలో ప్లాస్టిక్ వినియోగం తో అనర్థాలపై చేపట్టిన అవగాహనా ర్యాలీని చేపట్టారు. కళాశాల విద్యార్థులు బస్టాండ్ ఆవరణలో ప్లాస్టిక్ ను సేకరించారు. ప్లాస్టిక్ వినియోగంతో తలెత్తే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ మహాత్మా గాంధీ విగ్రహాలకు జలాభిషేకం చేసి పూలమాల వేసి పరిసరాల పరిశుభ్రత పై ప్రతిన బూనారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆరోగ్యానికి ప్రమా దకరమని, వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిసినా వినియోగం మాత్రం తగ్గడం లేదన్నారు. 50 మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధం చిందన్నారు. విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం కారణంగా వీధులు, మురుగు కాలువలు ప్లాస్టిక్ కూపాలుగా మారుతున్నాయన్నారు. పర్యావరణం దెబ్బతింటోందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు సువర్ణ, అన్నపూర్ణ , ఉప్పలయ్య, నరసయ్య, శివరామకృష్ణ, మల్లయ్య , అనిత, రాంబ్రహ్మాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

చిట్యాల( ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 23 :

మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామానికి చెందిన మధురకవి దినేష్ డెలివరీ బాయ్ గా తన వృత్తి నిర్వహిస్తున్నాడు. వృత్తిలో భాగంగా ఆదివారం రాత్రి7:45 సమయంలో బైక్ పై వెళుతుండగా భీమ్మ నగర్ మూల మలుపు అదుపుతప్పి మిషన్ భగీరథ ఏరువాల్ కు గుద్దుకోగా బలమైన గాయాలయ్యాయి. యాక్సిడెంట్ ని గమనించిన తన స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపి పరకాల లోని ఓ హాస్పిటల్ లో వైద్యం చేయించి మెరుగైన వైద్యం కోసం హనుమకొండ కు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందినట్లు మృతుడి తండ్రి దామర స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జి శ్రవణ్ కుమార్ తెలిపారు.

# అంబర్ ప్యాకెట్లు స్వాధీనం

శాయంపేట సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి:

పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అంబర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం పోలీసు వారు తమ విధి నిర్వహణలో భాగంగా మండలంలోని మాందారిపేట గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు అనుమానితులు పోలీసులను చూసి పారిపోవుచుండగా వారిని పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద అంబర్ ప్యాకెట్లు 27, ఆర్ఆర్ టొబాకో ప్యాకెట్లు 13 వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకొని వారి వివరాలు తెలుసు కొనగా మాందారాపేట గ్రామానికి చెందిన కిరాణం షాప్ కృష్ణమూర్తి, మల్యాల వెంకటేశ్వర్లు, కిరాణం షాప్ నడుపుతుంటారు. వాటి విలువ 7892 రూపాయలు అని తెలిపారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు

-బిజెపి అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్



భీమదేవరపల్లి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి:

భారతీయ జనతా పార్టీ ప్రస్తుత కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ గారు గత 6 నెలల క్రితం పీవీ నరసింహారావు కి భారతరత్న వచ్చిన సందర్భంగా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామం లో పీవీ నర్సింహా రావు ఇల్లు ను సందర్శించి వెళ్తున్నా సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడుగుడ్ల దాడి చెయ్యడం జరిగింది. తదనంతరం భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చెయ్యడం జరిగింది. అధికార పార్టీ బలంతో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదు చెయ్యడం మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ సరి అయినది కాదన్నారు. అక్రమ కేసులకు ఏ రోజు భయపడేది లేదు. గతంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక కేసులు మాపై పెట్టడం జరిగింది. జైలు కూడా పోయిన రోజులు ఉన్నాయి. మాపై ఎన్ని కేసులు పెట్టిన ప్రజల పక్షాన కొట్లాడుతమని ప్రజలకు సంక్షేమ పథకాలు అందే వరకు కొట్లాడుతమని తెలియజేస్తున్నం. ప్రశ్నించే గొంతుకలను అనగాతొక్కలని చూస్తే మీ పార్టీ ని ప్రజలు పాతాలంలోకి తొక్కి పెడుతరు అని తెలియజేస్తున్నం కోర్ట్ కు హాజరైన భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజు గౌడ్. ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఊసకోయిల కిషన్. మండల ప్రధానకార్యదర్శి గుండెల్లి సదానందం. శ్రీరామోజు శ్రీనివాస్. బైరి సదానందం. బండారి కర్ణాకర్. తదితరులు పాల్గొన్నారు.

# కన్న తల్లిదండ్రులని పట్టించుకోలేని కొడుకులు

-పోలీస్ స్టేషన్లో గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేసిన వృద్ధ దంపతులు



శాయంపేట సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి:

హమాలి పనిచేసి ఆస్తులు సంపాదించి ముగ్గురు కుమారులకు మూడెకరాల చొప్పున భూమిని ఇచ్చానని, పరకాల పట్టణంలో మూడు గుంటల భూమిలో ఇండ్లు కట్టి ఇచ్చానని, వృద్ధాప్యంలో ఉన్న తమను ఏ కుమారుడు పట్టించుకోవటం లేదని, మేము అవసరం లేనప్పుడు, మా ఆస్తులు ఎందుకని, మేము ఇచ్చిన ఆస్తులు మాకు ఇప్పించండి అని వృద్ధ దంపతులు వేడుకుంటున్నారు. బాధితులు చెక్క చంద్రయ్య, సారమ్మ దంపతుల తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన చెక్క చంద్రయ్య సారమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు. చంద్రయ్య హమాలీ పని చేసి గ్రామంలో 10 ఎకరాల భూమి పరకాల పట్టణంలో మూడు గుంటల స్థలాన్ని కొనుగోలు చేశాడు. ముగ్గురు కుమారులకు 2002 లో మూడు ఎకరాలకు చొప్పున భూమిని పంపిణీ చేయడమే కాక, పరకాలలో మూడు గుంటలలో కట్టిన ఇంటిని 2012లో సమానంగా పంపకాలు చేసినట్లు తెలిపారు. గ్రామంలో లక్ష ఇరవై వేలతో 8 ఏళ్ల క్రితం షెడ్డు వేసుకొని అందులో జీవిస్తున్నట్లు తెలిపారు. తమకు ఆరోగ్యాలు సరిగా లేవని, ఏ కుమారుడు కూడా తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవ కుమారుడు దామోదర్ ఆసుపత్రిలకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. కుమారులు పట్టించుకోకపోవడంతో జులై 7న స్థానిక పోలీస్ స్టేషన్లో, 8 న పరకాల ఏసీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చంద్రయ్య తెలిపారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ ప్రావిణ్యకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం శాయంపేట ఎంపీడీవో కార్యాలయం ముందు విలేకరుల ముందు తమ గోడును వెల్లబోసుకున్నారు. తాము కనిపెంచిన తమ పిల్లలు వృద్ధాప్యంలో తమ ఆరోగ్యాలు సరిగా లేకుండా ఉన్న తమను పట్టించుకోవడం లేదని, తమ వైపు కన్నెత్తి చూడడం లేదని, అలాంటి వారికి ఇచ్చిన తమ ఆస్తులను తమకే తిరిగి అప్పగించాలని జిల్లా కలెక్టర్ ముందు తమ గోడు వెల్ల బోసుకొన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వృద్ధ దంపతులు కోరారు.

# వర్ధన్నపేట ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ పై కలెక్టర్కు ఫిర్యాదు





వర్ధన్నపేట సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి ):

వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఎస్బిఐ బ్యాంకులో రుణమాఫీ పై రైతులకు వ్యవసాయ క్రాప్ లోన్ ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని మేనేజర్ రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వరంగల్ గ్రీవెన్సెల్లో కలెక్టర్ కి, ఎస్బిఐ మేనేజర్ పై ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం రామవరం.గ్రామానికి చెందిన అకోజు సాంబయ్య . వ్యవసాయ రుణమాఫీపై ప్రభుత్వం ప్రకటించినప్పటికీ రుణమాఫీ మొదటి విడతలో.95,027 రూపాయలు ప్రభుత్వము నుండి మంజూరైన తేదీ.18/07/2024. రుణమాఫీ వచ్చిన కూడా.95000.రెన్యువల్ చేయడం జరిగింది. అయినా పట్టించుకోని బ్యాంకు అధికారులు .ఇంతవరకు రుణం మంజూరు చేయడం లేదని మేనేజర్ ని ఎన్నోసార్లు కలిసిన కూడా ఇంకా టైం పడుతుందంటూ 50 రోజులు గడిచిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పట్టించుకోవడంలేదని కొందరు దళారులకు మాత్రమే పనులవుతున్నాయని నిజ అర్హులైన. రైతులు ఎన్నోసార్లు తిరిగినప్పటికీ బ్యాంకు చుట్టూ తిప్పుతూ తన చాంబర్ లోకి రావాలంటే కలెక్టర్ పర్మిషన్ తీసుకొని రావాలని. బ్యాంకు మేనేజర్ రైతులపై హాగ్రామ్ చేయడం జరుగుతుంది. రైతులను నెట్టివేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని. బ్యాంకులో రైతులకు జరుగుతున్న తీవ్ర ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు...

# మాజీ డిప్యూటీ సీఎం ముందస్తు అరెస్టుపై బీ ఆర్ ఎస్ కార్యకర్తల ఆందోళన.

-మాజీ ఎంపిపి వై కుమార్ గౌడ్.




రఘునాథపల్లి, సెప్టెంబర్ 23( ప్రజాజ్యోతి) :

డిప్యూటీ సీఎం స్టేషన్ ఘన్పూర్ మాజీఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ను అక్రమంగా ముందస్తు హౌస్ అరెస్టు చేయడం దారుణమని.ఉద్యమకారులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెడితే పతనం తప్పదని బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపిపి వై కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ లో గల గాంధీ ఆస్పత్రిలో సమస్యలు పరిష్కారం కోసం వెళుతున్న బీఆర్ఎస్ బృందాన్ని పోలీసులు అక్రమంగాఅరెస్టు చేసి తరలించడం దారుణమైన సంఘటన చోటు చేసుకుంది. భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ను తరలి ఆందోళన కార్యక్రమం చేపట్టారు త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఘన్పూర్ మాజీ జెడ్పిటిసి రవి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఆకుల కుమార్, జిల్లా నాయకులు, మండల నాయకులుతదితరులు పాల్గొన్నారు

# మార్కెట్లో రైతులు దోపిడీకి గురికాకుండా చర్యలు చేపట్టాలి

-మార్కెట్ బైలాను తూచా తప్పకుండా అమలు చేయాలి
-రైతుల వద్ద అధిక కమిషన్ తీసుకునే వ్యాపారుల గుర్తింపు రద్దు చేయాలి
-అమ్మకానికి వచ్చిన రైతుల అన్ని రకాల పంటలను మార్కెట్ లోనే తూకం వేయాలి
-ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్
-మార్కెట్ కార్యదర్శిని కలిసి మెమోరాండం ఇచ్చిన ఏఐకెఎఫ్ ప్రతినిధి బృందం



**నర్సంపేట:ప్రజాజ్యోతి :**

వ్యవసాయ మార్కెట్లో బైలాను తూచా తప్పకుండా అమలు చేసి రైతులు పండించిన పంటలను దోచుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో నెలకొన్న సమస్యలపై మార్కెట్ కార్యదర్శి పోలేపాక నిర్మల కలిసి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులు అష్ట కష్టాలు పడి పండించిన పంటలు చేతికి వస్తున్న దశలో అమ్మకానికి మార్కెట్ కు తీసుకువస్తున్నారని ఇలాంటి తరుణంలో రైతుల పంటలకు రక్షణ కల్పిస్తూ అంతర్జాతీయ మార్కెట్ డిమాండ్ కనుగుణంగా రైతుల పంటలకు డిమాండ్ కల్పిస్తూ చర్యలు చేపట్టాలని రైతులు అమ్మకానికి తీసుకువచ్చిన అన్ని రకాల ఉత్పత్తులను మార్కెట్లోనే తూకం వేయాలని అలాగే మార్కెట్ బైలాను తూచా తప్పకుండా అమలు చేస్తూ అధిక కమిషన్ వసూలు చేసే ఏజెంట్లు వ్యాపారుల లైసెన్సులను శాశ్వతంగా రద్దుపరిచి కఠిన చర్యలు చేపట్టాలని రైతుల పంటలను దాచుకునే కోల్డ్ స్టోరేజీలలో అధిక చార్జీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో మౌలిక సదుపాయాలు కల్పించి రైతులను కాపాడాలని, సీసీఐ పత్తి కొనుగోళ్ల సందర్భంలో జరిగే దోపిడిని నివారించేందుకు మార్కెట్ సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన నష్టం వాటిల్లిన రైతుల పక్షాన ఏఐకేఎఫ్ ముందుండి పోరాడుతుందని తెలిపారు.తన పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నష్టం జరగకుండా చర్యలు చేపడతారని మార్కెట్ కార్యదర్శి పోలేపాక నిర్మల హామీ ఇచ్చారు. రైతులకు మార్కెట్లో కలిగే ఇబ్బందుల గురించి మీ దృష్టికి వచ్చిన విషయాలను తనకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యులు గోనె కుమారస్వామి ఏఐసిటియు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ జిల్లా నాయకుడు ఐతం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

ప్రజావాణిలో స్వీకరించిన ఆర్జీలకు ముందు ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆర్డీవో కృష్ణ వేణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యల పైన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 149 దరఖాస్తులు రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులో ఎక్కువగా రెవెన్యూ శాఖ 66, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గీసుకొండ మండలం ఊకల్ గ్రామానికి స్టేట్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ అందుకు కారణమైన అధికారులను అభినందించారు. జిల్లాలోని ప్రతి గ్రామం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని, ప్లాస్టిక్ నిర్మూలన జిల్లాగా మార్చుటకు మండలాల ప్రత్యేక అధికారులు మరియు సంబంధిత సిబ్బంది కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. విద్య, వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్ష మేరకు సంబంధిత శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించినట్లు అయితే చాలా కంప్లైంట్ వస్తున్నాయని, వాటిని సరిచేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. పిల్లల కోరిక మేరకు హాస్టల్స్ లో గ్రంథాలయం ఏర్పాట్లు చర్యలు తీసుకుంటానని, అవసరాన్ని బట్టి హాస్టల్స్ లో హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పిల్లల ఆరోగ్య పరిరక్షణ విషయంలో హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపాల్ ప్రత్యేక చొరవ చూపాలని ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ముందుండాలి

– టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ కుమారుడు కీ.శే గజ్జెల వివేక్ 34వ జన్మదినాన్ని వరంగల్ శివనగర్ లో గల డాన్ బాస్కో పిల్లల అనాధ ఆశ్రమములో జరిపించారు. ఈ సందర్భంగా రాం కిషన్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా తన కుమారుడు భౌతికంగా తమ మధ్య లేకపోయినప్పటికీ అతని జన్మదిన వేడుకలను అనాధ పిల్లల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆశ్రమంలోని పిల్లలకు అవసరమైన వస్తువులను తన కుమారుని జ్ఞాపకార్థం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల మధ్య కేక్ కట్ చేసి పిల్లలందరికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, నాగేశ్వరరావు, భరత్, మాడిశెట్టి శ్రీనివాస్, ఆనందరావు, కుమారస్వామి, భాను తదితరులు పాల్గొన్నారు.

# బెస్తగూడెంలో క్షుద్రపూజల కలకలం.

-భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు.



**వెంకటాపురం సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివారం రాత్రి గుర్తుతెలియనివ్యక్తులుపెద్దఎత్తునక్షుద్రపూజలునిర్వహించారు.వెంకటాపురం నుండి రామకృష్ణాపురం,ఏడిచర్లపల్లి దారిలోని వాడగూడెం,బెస్తగూడెం గ్రామాలకు వెళ్లే మూలముల వద్ద ఒక చెట్టుకు చీరనుకట్టి దాని మొదట పసుపు,కుంకుమ, నిమ్మకాయలు,జీడిగింజలు,గుమ్మడికాయలుఉంచి వెళ్లారు.సోమవారం ఉదయం ఆదారి వెంట రాకపోకలు సాగిస్తున్న ప్రజలు రహదారి పక్కనే అతి భయంకరంగా క్షుద్రపూజలు జరిపిన ప్రదేశం ఉండడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు.ఈ ప్రదేశంలో క్షుద్ర పూజలు చేయడం ఇది రెండోసారి గతంలో కూడా ఒకసారి ఇలాగే చేశారు.ఎవరు చేస్తున్నారో ఏమి ఆశించి చేస్తున్నారో గాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు.ఇలాంటి క్షుద్ర పూజలు చేసేవారిని పట్టుకొని మళ్లీ ఎప్పుడు,ఎక్కడ ఇలాంటివి చేయకుండా తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# క్షుణ్ణంగా వాహన తనిఖీలు చేసిన పోలీసులు.



**వెంకటాపురం సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు.సోమవారం ఎస్సై కొప్పుల.తిరుపతిరావు ఆధ్వర్యంలో ముత్తారం వెళ్లే మూలమలుపు వద్ద డాగ్ స్క్వాడ్ తో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు.వెంకటాపురం- భద్రాచలం ప్రధాన మార్గంలో రాకపోకలు సాగిస్తున్న వాహనాలను నిలిపి అనుమానిత వ్యక్తుల వద్ద వివరాలు సేకరించారు. ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు.వాహనదారులు సంబంధిత పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని,మద్యంతాగి వాహనాలు నడపకూడదని తెలిపారు.వారోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా పోలీసులు కట్టదిట్టమైన నిఘా పెంచినట్లు తెలిసింది.ఈ తనికీల్లో ఎస్సై రవికుమార్,సివిల్ పోలీసులు,సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల రక్షణకు పోరాటాలే శరణ్యం






-మహిళలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

-ఏఐఎఫ్ డిడబ్ల్యు జిల్లా విస్తృత సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ

నర్సంపేట/ప్రజాజ్యోతి :

మహిళలను పట్టిపీడుస్తున్న సమస్యల పరిష్కారానికి మహిళా హక్కుల రక్షణకు పోరాటాలే ఏకైక పరిష్కారమని ఆ దిశలో మహిళా ఉద్యమాలను క్షేత్రస్థాయిలో చేపట్టాలని ఏఐఎఫ్ డిడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ పిలుపునిచ్చారు. ఈరోజు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఏఐఎఫ్ డిడబ్ల్యు జిల్లా విస్తృత సమావేశం కామ్రేడ్ గటికె మమత, తుత్తరు రాజక్కల అధ్యక్షతన నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వంగల రాగసుధ మాట్లాడుతూ, మానవజాతి సృష్టికి మూలమైన మహిళలను సామాజికంగా, ఆర్థికంగా ఎదగనీయకుండా అణిచివేస్తున్న పురుషాధిక్య సమాజంలో మహిళ హక్కులను కాలరాస్తూ, పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వాలను నిలదీసే విధంగా సమాజంలో సగభాగమైన మహిళా లోకం ఐక్యంగా ముందుకు సాగాలని ఈ క్రమంలో అన్ని రంగాలలో 50% మహిళ రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మనువాద పాలకులు మహిళలను వంటింటి కుందేలుగా అంగట్లో సరుకులుగా చిత్రీకరించి స్వేచ్ఛ సమానత్వం లేకుండా మూఢత్వంలోకి నెట్టివేస్తున్నారని, ఇది అత్యంత ప్రమాదకరమని అన్నారు. రాష్ట్రంలో దేశంలో పెరిగిపోతున్న లైంగిక దాడులు, హత్యలు,ఆడవాళ్లకు పెనుసవాలుగా మారాయని మహిళలు తమను తాము రక్షించుకునే విధంగా ధైర్యంగా ముందుకు సాగే ఆత్మ రక్షణ విద్యలు నేర్చుకోవాలని అందులో భాగంగానే ఏఐఎఫ్ డిడబ్ల్యు క్షేత్రస్థాయిలో మహిళలను చైతన్య పరుస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహిళ ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక, ప్రజానాట్యమండలి, విద్యార్థి సంఘాల రాష్ట్ర జిల్లా బాధ్యులు పెద్దారపు రమేష్, గోనె కుమారస్వామి, నర్రా ప్రతాప్,కన్నం వెంకన్న, కొత్తకొండ రాజమౌళి,మార్త నాగరాజు లు మాట్లాడుతూ మహిళా ఉద్యమాలకు అండగా నిలుస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మహిళా సంఘం జిల్లా నాయకులు గటిక జమున, పేరబోయిన రమ, మంద మల్లికాంబ, మార్త సుధ,జన్ను జమున, గడ్డం స్వరూప,చొప్పరి పద్మ, పెండ్యాల లలిత, మామిండ్ల వీరలక్ష్మి, ఈక యమున, గణిపాక బిందు, ఈసంపెల్లి గీత, తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్ సిని హాస్టల్స్ ను సందర్శించిన డిఎస్పీ నేతలు



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):

ములుగు జిల్లా గోవిందరావు పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం సోమవారం సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పిహెచ్ సి డాక్టర్ అనూషను కలిసి అక్కడున్న సమస్యల మీద,అలాగే ప్రజలకు కావలసినటువంటి వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది, అదేవిధంగా గిరిజన గోవింద రావుపేట బాలికల,బాలుర హాస్టల్ ను సైతం సందర్శించడం జరిగింది, ఆయా హాస్టల్స్ లో ఉన్న సమస్యలపై విద్యార్థులతో మాట్లాడి వారికి ఉన్న అవసరాలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ..ధర్మ సమాజ్ పార్టీ రాబోయే రోజుల్లో విద్య వైద్యం మీద ఆధిపత్య వర్గప్రభుత్వాలను దించి రాబోయే రోజుల్లో విద్యా వైద్యం సంపూర్ణంగా ఉచితంగా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ములుగు జిల్లా కన్వీనర్ తరుణ్ మహ రాజ్,మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి :

స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండలం, గట్టికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నూరు మైబ దర్గయ్య కుమార్తె చి|| ల|| సౌ సుప్రియ నూతన ఫల పుష్కలంకరణ మహోత్సవ వేడుకలో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు సంతోష్,ముఖ్య నాయకులు నరసింహుల రాంమ్మూర్తి, పెద్దగుడి బిక్షపతి, యూత్ అధ్యక్షులు చెవ్వ వెంకన్న, గ్రామ పార్టీ మహిళా అధ్యక్షురాలు చెవ్వ రాధిక,వెంకన్న,కందుకూరి కృష్ణ, దేదావత్ రామ,సన్నూర్ వంశీ, రాము తదితరులు పాల్గొన్నారు.

## వంశీరాజ్ ఓటును తొలగించాలని సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ కు వినతి పత్రాన్ని అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

-ఓటును తొలగించాలని వంద మందితో సంతకాలు

- ఎంపిడిఓ జిపి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

మహాముత్తారం, ప్రజాజ్యోతి సెప్టెంబర్23 :



మండలంలోని ప్రేమనగర్ నుండి పెగడపల్లి గ్రామపంచాయతీలో అధికార పార్టీ అండదండతో ఓటును అక్రమంగా చేర్చుకున్న జాటోత్ వంశీరాజ్ పేరును తొలగించి సహకరించిన ఎంపీడీవో, కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ కు వంద మంది సంతకాలతో కూడిన వినతి పత్రం అందజేశారు.గత ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయగా అందులో భాగంగా ప్రేమ్ నగర్ - మామిడిగూడెంను కలుపుతూ పంచాయతీ ఏర్పాటు చేశారు.2019 స్థానిక ఎన్నికల్లో ముకులోత్ రమ్య భర్త జాటోత్ వంశీ రాజ్, అనే ఓటరు సర్పంచ్ గా పోటీ చేసి ప్రత్యర్థి పై ఒక్క ఓటుతో గెలిచారు. ఐదు సంవత్సరాల పరిపాలన అనంతరం ముసాయిదా ఓట్ల సవరణలో భాగంగా మామిడిగూడెం మొత్తం ఓట్లు 27 ప్రేమనగర్ గ్రామపంచాయతీలో ఉన్నాయి. అందులో నుండి ఒక జాటోత్ వంశి రాజ్ తండ్రి దాదు నాయక్ అనే ఓటు దారుడు తమ యొక్క అధికార పార్టీ అండదండలతో అధికారులను బెదిరించి ఓటును పెగడపల్లి గ్రామపంచాయతీలో నమోదు చేయించుకున్నాడు.ఇదే కాకా రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న తమ పాత ఇల్లుకు కార్యదర్శి సహకారంతో ఇంటి పన్ను కూడా తీసుకున్నాడు.మరియు వారి భార్య కుటుంబ సభ్యులు 2019 నుండి 2024 వరకు సర్పంచ్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం భార్య ప్రేమ్ నగర్ సర్పంచ్ కి పోటీకి సిద్ధంగా ఉండగా , జటోత్ వంశీ రాజ్ మాత్రం అధికార పార్టీ బలంతో ఓటును మార్చుకొని పెగడపల్లిలో లబ్ధి పొందాలని కుట్ర పన్నుతున్నాడు.ఇతని ఓటును తొలగించి, సహకరించిన ఎంపీడీవో, జిపి కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వంద మంది సంతకాలతో కూడిన వినతి పత్రంను సబ్ కలెక్టర్ కు అందజేశారు.

# పారిశుద్ధ్యరహిత కాలుష్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం

**-తహసిల్దార్ శ్రీనివాస్.**

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి.**

రాయపర్తి బస్టాండ్ లో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసిన తాసిల్దార్.రాయపర్తి బస్టాండ్ ఆవరణలో సోమవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయించి ప్రారంభించిన స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలను పారిశుద్ధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని పూజ్య బాపూజీ కలల కన్నా గ్రామ స్వరాజ్యం రావాలంటే కాలుష్య రహిత పారిశుధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడు మండలం జిల్లా తద్వారా దేశం లో స్వచ్ఛ హీ సేవ కార్యక్రమానికి న్యాయం చేసినట్లు అవుతుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో కూచన ప్రకాష్




మండల పంచాయతీ అధికారి, వినోద్ కుమార్ పంచాయతీ కార్యదర్శి మరియు ఇతర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దేవాలయంలో ధూపదీప నైవేద్యం ఏర్పాటుచేయాలి.
## బీజేపీ జిల్లా కన్వీనర్ సింగారపు సతీష్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్ జాయింట్ కన్వీనర్ సుదర్శన్ ప్రసాద్ తివారి సోమవారం రోజు మహబూబాబాద్ భారతీయ జనతా పార్టీ జిల్లా ఆఫీస్ కి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది మహబూబాబాద్ జిల్లాలలోని పురాతన దేవాలయాలు ప్రస్తుతం నడుస్తున్న దేవాలయాలు అభివృద్ధి నోచుకోని దేవాలయాలు మొదలైన వాటి గురించి వివరాలు తెలుసుకుని ధూప దీప నైవేద్యం జరపనటు వంటి దేవాలయాలలో కనీస వసతులు కల్పించాలని దేవాలయాలకు మరమ్మత్తులు జరిపించాలని కోరారు. ఎండోమెంట్ సెల్ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ సింగారపు సతీష్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా కన్వీనర్ సింగారపు సతీష్ మాట్లాడుతూ ధూప దీప నైవేద్యం ఏర్పాటు లేనటువంటి దేవాలయాలకు తక్షణమే కనీస అవసరాలు తీర్చేటట్లు చర్యలు జరపాలని సనాతన



హిందూ సాంప్రదాయ సిద్ధాంతాలను పరిరక్షించాలని కోరారు ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాధవ పెద్ది శశివర్ధన్ రెడ్డి, శాస్త్రి, పైండ్ల శ్రీనివాస్ మల్లేష్, ధార ఇందుబారతి మొదలైన వారు పాల్గొన్నారు.

# జిల్లాలోని మీ సేవా కేంద్రాల్లోని సమస్య పరిష్కారం:
## ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్

**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి)**

గత కొన్ని రోజుల నుంచి ఎస్డిసి సర్వర్ సమస్య వల్ల, మీసేవ సర్వీసెస్ లో సాంకేతిక సమస్యలు వచ్చాయి.రెవెన్యూ కార్యాలయంలో మీసేవ నిర్వాహకులు మరియు దరఖాస్తుదారులు ఇబ్బందులకు గురి అయ్యారని, జూలై 10 నుండి సెప్టెంబర్ 12 మధ్య తేదీలలో వివిధ సర్టిఫికెట్ ల కోసం అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్‌లకు మీసేవ యాక్సెస్‌పై సాంకేతిక సమస్య ప్రభావం చూపిందని దీని వలన పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్‌ల బ్యాక్‌లాగ్ ఏర్పడిందని అట్టి సమస్య పరిష్కరించబడినదని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.దీన్ని పరిష్కరించడానికి ఈఎస్డి మీసేవ పెండింగ్‌లో ఉన్న అన్ని అప్లికేషన్‌లను మీ సేవ కేంద్రం ఆపరేటర్స్ లాగిన్‌లకు తిరిగి పంపించటం జరిగిందని మరియు దరఖాస్తుదారులకు సూచనలతో కూడిన సమాచారాన్ని ఎస్ఎంఎస్ రూపంలో పంపించటం జరిగిందని దరఖాస్తుదారులు ఎక్కడైతే మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నారో అక్కడి మీసేవ కేంద్రానికి వెళ్లి సంబంధిత పత్రాలతో అప్లోడ్ చేయించుకోవాలని మరియు మీ సేవ ఆపరేటర్లు లు తప్పనిసరిగా పత్రాలను మళ్లీ అప్‌లోడ్ చేసి సమర్పించాలని సంబంధిత అధికారులు సమర్పించిన దరఖాస్తులను సమీక్షించి వాటిని



ఆమోదిస్తారన్నారు. పునఃసమర్పణకు ఎటువంటి ఛార్జీలు ఉండవని సెప్టెంబర్ 13, 2024 తర్వాత దరఖాస్తులు సాధారణంగా ప్రాసెస్ చేయబడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా సోమవారం మేనేజర్ బయ్యారం, గార్ల, డోర్నకల్ మండలాల లోని మీ సేవా కేంద్రాలలో ఆపరేటర్లు నిర్వహిస్తున్న ధరఖాస్తుల అప్ లోడ్ ప్రక్రియను పరిశీలించారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సీఈఐఆర్ ద్వారా కనుగొన్న పోలీస్



**టేకుమట్లసెప్టెంబర్ 23 ప్రజాజ్యోతిన్యూస్ :**

మండలంలోని పంగిడిపల్లె గ్రామానికి చెందిన మాచర్లఓదెలు గత ఆగస్టునెలలో సెల్ ఫోన్ పోగొట్టుకొనగా సిఇఐఆర్ పోర్టల్ లో అప్లై చేసుకోగా టేకుమట్ల పిఎస్ టెక్నికల్ టీం సిఇఐఆర్ లో సెర్చ్ చేసి సెల్ ఫోన్ లొకేషన్ కనుగోని పట్టుకున్నారు. 15వేల విలువగల ఫోన్ ఫిర్యాదుదారుడు మాచర్లఓదెలు కు అందించినారు. మాచర్లఓదెలు టేకుమట్ల పోలీస్ వారికిఅభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ గోగికారి ప్రసాద్, పోలీస్ సిబ్బంది రమేష్, మల్లయ్య, లతా,స్వప్న, పాల్గొన్నారు.

# బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**లింగాల గణపురం , సెప్టెంబర్,23 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కుందారం క్రాస్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను స్టేషన్ గన్ పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ , సంబంధిత అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షానికి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు వరద ప్రవాహానికి గండిపడి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిందని రానున్న రెండు మూడు రోజులలో ఆర్టీసీ సేవలో అందిస్తామని . రానున్న నవంబర్ డిసెంబర్ లోగా బ్రిడ్జి పనులను పూర్తిగా చేస్తామని అన్నారు. నెల్లుట్ల గ్రామంలోని స్మశాన వాటిక , నిలిగొండ, మూలభాయ్ కి వెళ్లే దారి వర్షతాకిడికి గండిపడి వ్యవసాయ భూములకు వెళ్లే రైతులకు ఇబ్బందికరంగా మారడం వల్ల తాత్కాలికంగా రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో లింగాల గణపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, పో రెడ్డి మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి, సీనియర్ నాయకులు వంగ నాగరాజు, బిట్ల బాబు, బొల్లంపల్లి నాగేందర్, దూసరి గణపతి, మంతపురం ఉపేందర్ , బూడిద సదానందం, బత్తిని అశోక్ , ఏలే మూర్తి, బుషిగంపల ఆంజనేయులు, అనిల్ గౌడ్, అబ్బాటి చొక్కా రెడ్డి,నాగరాజు, చిటకోర్ సంపత్, తదితరులు పాల్గొన్నారు

## ఈనెల28నమెగా లోక్ అదాలత్

-రణం కంటే రాజీ నయం



మొగుళ్లపల్లి సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి:

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలోఈ నెల 28 వ తేదీన నిర్వహించే మెగాలోక్ అదాలత్ విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మొగుళ్ళపల్లి మండల పారా లీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రజలను ఉద్దేంచి మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులు,సివిల్ మరియు క్రిమినల్ కేసులు మరియు ఎక్సైజ్,భార్య భర్తల కేసులు యాక్సిడెంట్ కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా కాలయాపన కాకుండా సత్వర న్యాయం అందించడం జరుగుతుందని, ప్రజల అందరు ద్వేష భావాలను తగ్గించుకుని, కేసుల్లో రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని, రణం కంటే రాజీనయం అని తద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వాడుకుని పెద్ద సంఖ్యలో కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోమొగుళ్ళపల్లి మండలంలోని ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలి

-పాలకుర్తి ప్రజావాణి లో వినతి పత్రం



పాలకుర్తి సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి ):

తెలుగు విశ్వ విద్యాలయంకు తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలని సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక, ప్రజావాణి లో తహసీల్దార్ కు సోమవారం వినతి పత్రం అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా సోమనాథ కళా పీఠం కమిటీ, కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు, మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు అంశాన్ని పునః పరిశీలించి ఏకాభిప్రాయంతో పేరు ఖరారు చేయాలని తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నాటి నుంచీ తెలంగాణ వాదులు ఈ విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని బలంగా కోరుతున్నారని,తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చటానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి మంత్రి వర్గ నిర్ణయాన్ని మళ్ళీ సమీక్షించి సానుకూల నిర్ణయం తీసుకోగలరని అన్నారు. రాజకీయ పక్షాలు ప్రభుత్వానికి తెలియ చెప్పి తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టించాలని తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుని పేరు పెట్టడానికి సహకరించాలనికోరారు.తహసీల్దార్ ని కలిసిన వారిలో రాపోలు సత్యనారాయణ, జక్కుల రవీందర్, మామిండ్ల రమేశ్ రాజా, రాపాక విజయ్, గుమ్మడిరాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, డాక్టర్ రాపోలు వెంకటేశ్వర్లు, మేరుగు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా తరహాలో పాలకుర్తిలో హైడ్రాను తీసుకొస్తాం

-భూ కబ్జా చేసిన వారిని ఎవరిని వదిలిపెట్టం

-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవురుప్పల సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి):-

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలానికి సంబందించిన 43 మంది లబ్ధిదారులకు రూ.43,04,988 విలువగల కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి పథకాన్ని తొలుత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రపోజల్ చేశారని, అదే పథకాన్ని గత పాలకులు కొనసాగించారని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కాంగ్రెస్ పథకాలే అని అని అన్నారు. గత ప్రభుత్వాల నాయకులు రాజకీయ కక్ష సాధింపుతో అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అడ్డుకున్నారని ఆరోపించారు. రానున్న రోజుల్లో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజల కండ్లల్లో ఆనందం చూడడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా దెబ్బ తినటంతో తులం బంగారం అందించలేక పోతున్నామని వారి దోపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు. రాష్ట్రం పై బీఆర్ఎస్ మోయలేని భారాన్ని వేసి ప్రజల భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేసిందన్నారు. త్వరలోనే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారం సైతం అందిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని, మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో పైడ్రా తరహాలో పైడ్రాను తీసుకొస్తామని ఎమ్మెల్యే అన్నారు. భూ ఆక్రమణ చేసినవారు ఏ పార్టీ వారైనా ఎవ్వరిని సహించబోమని హైడ్రాతో నేలమట్టం చేస్తామన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. నియోజకవర్గ కార్యకర్తలను కాపాడుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి వెళ్లి బిజెపి సభ్యత్వం కార్యక్రమం



నర్సంపేట/ప్రజాజ్యోతి :

నర్సంపేట నియోజకవర్గంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డిఅధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు సమావేశానికి ముఖ్యఅతిథిగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారు కావున ప్రతి ఒక్కరు బూత్ స్థాయిలో ప్రతి ఇంటింటికి వెళ్లి బిజెపి సభ్యత్వం నమోదు చేసి రానున్న కాలంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా అందరూ కృషి చేయాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పవిత్ర కార్యంగా భావించాలని, వేడుకగా మార్చాలని అన్నారు. బిజెపి కార్యకర్తల మనోభావాలు దేశభక్తితో ప్రేరణ పొందాయని, భరతమాత సంక్షేమం కోసం, 140 కోట్ల మంది దేశ ప్రజల సంక్షేమం కోసం నిబద్ధమై ఉన్నామని అన్నారు. కొత్త వారిని సభ్యులుగా చేర్చుకొని వారికి ఉపకారం చేశామనే భావన కలిగించకూడదని, దేశ ప్రయోజనాల కోసం వారు ముందుకు రావడం మనకు గర్వకారణం అన్న భావన కలిగించాలని సూచించారు.ఈ కార్యక్రమం అనంతరం పట్టణంలో ప్రముఖులు డాక్టర్ రాజారాం, బాదం రంజిత్ (రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు), మాదారపు సుజిత్ (చార్టర్ అకౌంటెంట్) తదితరులు బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,అజ్మీరా శ్రీను,రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,జిల్లా ఎస్టి మోర్చ అధ్యక్షులు బానోత్ వీరన్న, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధ కృష్ణా, పట్టణ కౌన్సిలర్ బోడా గోళ్య, మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డ,ఆబోత్ రాజు, గంగిడి మహేందర్ రెడ్డి, నేదురు రాజేందర, నాయిని అశోక్, దుంకదువ్వ రంజిత్, మండల ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, తడుక వినయ్,తాల్లపెల్లి రాము, చెల్పూరి రాజు, మూకిడే ప్రభాకర్, జల్లి మధు, మురహరి విజయ్ గారు, మహిళా మోర్చ నాయకురాల్లు సూత్రాపు సరిత,మార్త సంధ్య రాణి,యువ మోర్చ నాయకులు అచ్చ దయాకర్, ఆముదాల రమేష్,పల్లకొండ శ్రీను,కొనుకటి నవీన్, గుగులోత్ వీరన్న,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన చేనేత కార్మికులు




టేకుమట్ల సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి న్యూస్ :

మండలంలోని అన్ని గ్రామాలలోని చేనేత కార్మికుల ఆధ్వర్యంలో చేనేత సంబరాల కార్యక్రమం జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో డిసిసి వివర్ సెల్అధ్యక్షులు ఆడెపుసంపత్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డి కొద్దిరోజులక్రితం చేనేత కార్మికులకు 30కోట్ల రూపాయలరుణమాఫీ తో పాటు290కోట్ల రూపాయలు తిప్ప పథకంకిందమంజూరు చేశారు.అంతేకాకుండా నేషనల్ హైండ్ లూమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అనేసంస్థకు కొండలక్ష్మణ్ బాపూజీ పేరును నామకరణం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పోలు రమేష్,మచ్చగిరి సారయ్య, వంగనరేష్, దుడంరాములు, కోమాకులచిరంజీవి, పలవేణిసంపత్, బొద్దులరాజు, పెంట రంజిత్,చేనేత కార్మికులుమరియు మహిళాచేనేత కార్మికురాల్లు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయనికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి

**పాలకుర్తి సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి ) :**
తెలుగు విశ్వ విద్యాలయంకు పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిదర జగదీష్,ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మద్రాస్ రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అవమానాలు భరించలేక తెలుగువారి కోసం ఒక రాష్ట్రం కావాలని ఉద్దేశంతో 58 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధుదుని, ఉమ్మడి రాష్ట్రంలో ఆయన సేవలు గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు నామకరం చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమరజీవి పేరు మార్చడం సమంజసం కాదనిఆర్యవైశ్యులను కించపరచడం, అవమానించడమే అన్నారు. క్యాబినెట్ ఆమోదాన్ని ఉపసంహరించుకొని యధావిధిగా పేరును కులసాగించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ



అధ్యక్షుడు బోనగిరి రంగయ్య, బజ్జూరి వేణుగోపాల్, దొడ్డ వెంకటేశ్వర్లు,నాగమల్ల సోమేశ్వర్, బోనగిరి కృష్ణమూర్తి, నంగునూరు రవీందర్, చారగొండ్ల ప్రసాద్,రాపాక రమేష్,తమ్మి రాంబాబు,అనంతుల సోమేశ్వర్, ఇమ్మడి వీరన్న,చారగొండ్ల శివ, గజ్జి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :**
మండల పరిధిలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఏడునూతుల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు కీసర సునీల్ రెడ్డి అన్న కీసర సుభాష్ రెడ్డి, రంగాపురం గ్రామానికి చెందిన కుందూరు పురుషోత్తం రెడ్డి, కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన అందె వెంకటయ్య, రామవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దుంబాల లక్ష్మణ్ జి, రామన్నగూడెం గ్రామానికి చెందిన కునుసోత్ బాబు నాయక్ భార్య మంగమ్మ, గడ్డం జనార్ధన్ భార్య జయమ్మ తో పాటు ఇటీవలే అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, అంటెనే ఒక కుటుంబమనీ, కాంగ్రెస్ పార్టీ, ఎల్లవేళలా కార్యకర్తల



కుటుంబాలకు అండగా ఉంటుఃదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, మండల ఇన్చార్జి ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రేషనల్కైజేషన్ జి.ఓ.25 నిబంధనలను మార్చాలి

**-ఉపాధ్యాయుల సర్దుబాటుతో బదిలీ అయిన ఎస్.జి.టి.లను రిలీవ్ చేయాలి**
**-జాన్ నాయక్**

**నెక్కొండ సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి) :**
నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామంలో డిడిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో. ప్రభుత్వ పాఠశాల నందు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సమావేశం ఏర్పాటుచేసి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్,రాష్ట్ర కౌన్సిలర్ జాన్ నాయక్ పాల్గొని వారు మాట్లాడుతూ,తరగతి ఒక గది,తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉండగా అశాస్త్రీయమైన జి.ఓ. 25 అమలు చేయాలని పాఠశాల




విద్యా సంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించడాన్ని డిటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. అనీ ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు అదే విధంగా 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన విషయాలను ఇటీవల జరిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలలో పాఠశాల విద్యా శాఖ పాటించిన నిబంధనలను కూడా అమలు చేయడకపోవడం పట్ల డిటిఎఫ్ రాష్ట్ర కమిటీ . ఆందోళన వ్యక్తం చేసింది. అనీ ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులుండే విధంగా, 40 మంది వరకు ఇద్దరు, 60 మంది వరకు ముగ్గురు, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున కేటాయించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాల కు ప్రధానోపాయుడిని నియమించి ఉపాధ్యాయులను భోదనేతర పనుల నుండి మినహాయించాలని డెమోక్రాటిక్ టీచర్ ఫెడరేషన్ యూనియన్ కోరుతుంది.నేటి సామాజిక పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని ఉన్నత పాఠశాలలో ప్రతి 25మంది విద్యార్థులకు ఒక సెక్షన్గా పరిగణించి ప్రభుత్వ ఉత్తర్వులు 25 ను సవరించాలని డిటిఎఫ్ పక్షాన డిమాండ్ చేస్తున్నాము అన్నారు. మరియు డియస్సీ నియామకాలు జరగాల్సిన సమయంలో సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వటాన్ని బట్టి నియామకాలు ఇప్పట్లో చేసే ఉద్దేశ్యం లేదా అనే అనుమానం కలుగుతున్నది. అని ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ద్వారాన్నైన బదిలీ అయిన ఎస్.జి.టి. ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని కోరుచున్నాము అన్నారు. ఈ సమావేశంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు . బాలాజీ. కుమారస్వామి, యాదగిరి, సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ డీలర్లతో సమీక్ష సమావేశం

**-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**



**గంగారం సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి) :**
గంగారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల సోమవారం గంగారం మండలంలోని ఫర్టిలైజర్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం షాపులను తనిఖీ చేశారు విత్తన స్టాక్ రిజిస్టర్లు బిల్ బోర్డులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు రైతులతో కలిసి క్షేత్రస్థాయి వరి పంటల తెగుళ్ల దోమ నివారణ గురించి రైతులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ డి ఏ శ్రీనివాసరావు మండల వ్యవసాయ అధికారి ఎం ఏ ఓ ఉదయ్ ఏవో టెక్నికల్ రాజు ఏ ఈ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తతో ములాఖత్ అయిన మాజీ మంత్రి



**దేవరుప్పుల సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి):**
దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నేతలను ఇటీవల ఓ కేసు విషయంలో పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం జనగామలోని ఉపకారగారం దగ్గరికి వెళ్లి వారితో ములాఖత్ అయ్యారు. జైల్లో ఉన్న నా కార్యకర్తలు చాలా ధైర్యంగా ఉన్నారు అని వారు తెలిపారు. ప్రజా సమస్యలపై మీరు పోరాటం చేయాలి వెనుకకు తగ్గవద్దని, పాలకుర్తి నియోజకవర్గంలో నియంత పాలన కొనసాగుతుందని అని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# వర్ధన్నపేట ఎస్బిఐ బ్యాంకు ముందు రైతుల ధర్నా

**వర్ధన్నపేట సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు ముందు రైతులు ధర్నా చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన, రుణమాఫీ డబ్బులు రైతులకు




ఇవ్వకుండా ఖాతాల్లో ఉంచి, బ్యాంక్ మేనేజర్ క్రాప్ లోన్స్ రెన్యువల్ చేయక గత నెల రోజుల నుండి రైతులు కాళ్లు అరిగేటట్టు తిరిగిన పట్టించుకోవడంలేదని వరంగల్ నుండి ఖమ్మం వెళ్లే వర్ధన్నపేట రహదారిపై ధర్నాచేశారు. రోడ్డుపై బైఠాయించి బ్యాంకు మేనేజర్ బయటికి రావాలని నినాదాలు చేశారు. లక్ష రుణ ,మాఫీ అయిన రుణాలు మళ్లీ కొత్తగా రుణాలు రైతులకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు బ్యాంకర్ల తో మాట్లాడి రైతుల సమస్యలు పరిష్కరించాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు....

## నియంత విస్నూర్ రామచంద్ర రెడ్డి భార్య రాపాక జానమ్మ ప్రతిరూపం హనుమండ్ల ఝాన్సిరెడ్డి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి**



దేవరుప్పులలో బీజేపి నేతలు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ఎక్కడ లేని విధంగా దేవరుప్పుల మండలంలో ఒక నియంత లాగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమడ్ల ఝాన్సీ రెడ్డి ఒక చరిత్ర కలిగినటువంటి గడ్డ దేవరుప్పుల అధికారంలో ఉన్నము మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం అన్నట్లు గా కేసులు పెట్టించి గతంలో ఎప్పుడో జరిగిన విషయాన్ని తీసి శనివారం రోజున వంగా అర్జున్, గౌడుగు మల్లికార్జున్ అనే ఇద్దరు వ్యక్తులను ఏం జరిగింది అని తెలుసుకోకుండా ఎలాంటి విచారణ చేయకుండా పోలీసులచే కేసు పెట్టి జైలుకు పంపడం సరికాదని మనిపడ్డారు. జరిగింది 100 రోజులలో పాలకుర్తి నియోజకవర్గం ను సస్యశ్యామలం చేస్తా అని హామీ ఇచ్చి గెలిచిన మీరు 9 నెలల లోనే మీ యొక్క నియంత ఆగడాలు ప్రజలు చూస్తున్నారు అని మండిపడ్డారు. ఈ యొక్క నియంతకు మనమంతా ఒక్కటై ఉద్యమించక తప్పదు అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు భాగాల నవీన్ రెడ్డి, సిసీనియర్ నాయకులు గోళి ఉప్పల్ రెడ్డి ఎస్టి మోర్చ మండల అధ్యక్షులు అన్వేష్, శ్రీనివాస్, చిలుకాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**-కుమ్మరి కుంట్ల నాగన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి)**

సోమవారము రోజు సిఐటియు ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ సెంటర్ లో బ్లాక్ డే నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నాగన్న మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అవలంబించడం జరుగుతుంది 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులను రద్దు చేయాలని ఆశ అంగన్వాడి ఐకెపి వివో ఎలా బిడ్డే బిల్స్ స్కీములలో పనిచేసే వారిని కార్మికులుగా గుర్తించాలని కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల రేపు రాబోయే కాలంలో పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి ఆందోళన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో భక్తుల వెంకన్న జనార్ధన్ యాకన్న వెంకట్ నారాయణ శ్రీను హేమ లాలు పుల్లయ్య రాజు వీరన్న వెంకన్న యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం







**-అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి - షీ టీం ఎస్ఐ సునంద**

**-సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి - గార్ల ఎస్ఐ జీనత్ .**

**-చట్టాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు - బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రవి కుమార్.**

**క్రైమ్ న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి) :**

అపరిచిత వ్యక్తులు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రవికుమార్ అన్నారు. గార్ల పిఎస్ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ నందు విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, మరియు షీ టీం విధులు ,సైబర్ నేరాలు, గంజాయి తో పాటు ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్. ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ శ్రీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రవికుమార్ అన్నారు.డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి రక్షణ, సెల్ఫ్ కాన్ఫిడెన్స్,సెల్ఫ్ డిఫెన్స్ మహిళల మరియు పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, సోషల్ మీడియా వల్ల జరిగే నష్టాలు, లాభాలు గతంలో జరిగిన నేరాలు, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే భరోసా సెంటర్లో పోక్సో కేసులలో 18 సంవత్సరాలలోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవలు, మహిళల గృహహింస, వరకట్నం శారీరకంగా, మానసికంగా హింసించే తదితర అంశాలు, మహబూబాబాద్ సన్నిహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు.విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం సోషల్ మీడియాతో పాటు సినిమాలకు అలవాటు పడి విద్యార్థులు జీవితాలు నాశనం చేసుకోవద్దు అని తెలిపారు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలిసి తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసిన యెడల ఎలాంటి వివరాలు తెలపవద్దని స్పష్టం చేశారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా తిరగడం కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎవరైనా మహిళలను వేధించడం, అవహేళనగా మాట్లాడటం, ఉద్దేశపూర్వకంగా వెంబడించడం లాంటివి చేస్తే వెంటనే మహబూబాబాద్షీటీంవాట్సాప్ 8712656935, 7901142009 నెంబర్లకు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, ఈ విధంగా అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.సైబర్ నేరాల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని ,సైబర్ నేరస్తులు పంపే ఎలాంటి లింకులు ఓపెన్ చేయకూడదని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ సెంటర్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోగయ్య మరియు వారి అధ్యాపక బృందం,లి గార్ల పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జీనత్ మరియు వారి యొక్క బ్లూ కోర్టు పిసి,లి షీ టీం ఎస్ఐ సునంద మేడం వారి యొక్క సిబ్బంది ఏ ఎస్ ఐ ఆనంద్, రమేష్, పార్వతి,భరోసా లీగల్ అడ్వైజర్ సాహిత్య , బేబీ,మహబూబాబాద్ కళాజాత బృంద సభ్యులు సతీష్ కుమార్ మరియు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నెక్కొండ సెప్టెంబర్ 23 (ప్రజాజోతి ) :**



నెక్కొండ మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదార కు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్వో రాజ్ కుమార్. టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్. నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్. నర్సంపేట కోర్టు అడ్వకేట్ ఏ జి పి బండి శివకుమార్. ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు. ఓబీసీ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్. కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి. కూసుమ చెన్నకేశవులు. ఈదునూరి సాయి కృష్ణ .షేక్ షబ్బీర్. ఎం డి అన్వర్. మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి. వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్. మాజీ వార్డు సభ్యులు పోలిశెట్టి భానుప్రకాష్. సింగం ప్రశాంత్. నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి. మండల్ యూత్ నాయకులు బూరుగు నరేష్. చిన్నూరి కార్తీక్. శీను. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్ష మేరకే ఎల్కతుర్తి అభివృద్ధికి కృషి

– సుందరీకరణతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చర్యలు

– రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హన్మకొండ, సెప్టెంబర్23(ప్రజా జ్యోతి):**

పలు జిల్లాలను కలుపుతూ ముఖ ద్వారంగా ఉన్న ఎల్కతుర్తిని ఇక్కడి ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకే జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, సుందరీకరణ, అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ జిల్లాలను కలిపే ప్రధాన రహదారి పక్కనే ఉన్న ప్రాంతాన్ని జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తదితర ప్రతిపాదిత ప్రాంతాలను కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.ప్రతిపాదిత జంక్షన్ నిర్మాణ స్థలంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రాంతం, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాన్ని మంత్రి, ఉన్నతాధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ముఖద్వారంగా ఎల్కతుర్తి మండల కేంద్రం ఉందన్నారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధికి చర్యలు చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్ తో పాటు అంబేద్కర్ చౌరస్తా, హనుమకొండ, కరీంనగర్, హుస్నాబాద్, సిద్దిపేట రోడ్లను కలుపుతూ ఉన్న ఈ ప్రాంతంలో ఎవరికి ఇబ్బందులు లేకుండా



ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా సౌలభ్యాలను, ఈ ప్రాంతంగా ఉండే వెళ్లే ప్రయాణికుల కోసం తన సూచనల మేరకు ఆహ్లాదకరమైన కూడలిగా తీర్చిదిద్దేందుకు కుడా బాధ్యతలు చేపడుతుందన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రాన్ని హనుమకొండ ముఖ ద్వారంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం అందరూ సహకరించాలని కోరారు. అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించామని పేర్కొన్నారు. ఇందుకు అందరు సలహాలు , సూచనలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించినట్లయితే ఇక్కడ పారిశ్రామికంగా ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరచడానికి అవకాశం లభిస్తుందన్నారు. ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయాల్సి ఉందని, ఉన్నతీకరించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కలెక్టర్, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవోవెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి




**హన్మకొండ, సెప్టెంబర్23:**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని విద్వాన్ కాలేజ్ డైరెక్టర్ బందు వెంకట్ అన్నారు. సోమవారం హన్మకొండ భీమారంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు యాట మహిపాల్ రెడ్డి, యం. జగదీశ్వర్ తో కలిసి బందు వెంకట్ మాట్లాడుతూ విద్వాన్ కాలేజీ రెండు శతాబ్దాలు పూర్తి చేసుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు, విద్వాన్ కాలేజీ 20 సంవత్సరాలుగా గ్రామీణ విద్యార్థి విద్యార్థులను మట్టిలోని మాణిక్యాలుగా తీర్చిదిద్దడం జరిగింది, సాధారణ ఫీజులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఉన్నతమైన స్థాయికి చేర్చుమన్నారు. తమ కాలేజీలో చదివిన విద్యార్థులు ఇంజనీర్లు, డాక్టర్లు గా పోలీసులుగా సాఫ్ట్వేర్లు గా వివిధ రంగాలలో స్థిరపడడం తమకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆట పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్వాన్ కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య డిగ్రీ కళాశాలలో ఘనంగా "టెక్నో విస్ట"

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ, సెప్టెంబర్23(ప్రజా జ్యోతి):**

హన్మకొండ కిషన్ పురాలోని చైతన్య డిగ్రీ కాలేజ్ లో ఘనంగా టెక్నో విస్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపోదించడంలో ఈ కార్యక్రమం విద్యార్థులకు వేదిక అని అభివర్ణించారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానంలో ప్రతి ఒక్కరు రాణించాలి అన్నారు.ఇలాంటి కార్యక్రమం ద్వారా మీరు కూడా అన్ని రంగాల్లో ప్రతిభ చూపిస్తూ దేశ భవిష్యత్తులో ఉపయోగపడేలా చూడాలి.సాంకేతిక పరమైన కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని,కళాశాల



యాజమాన్యానికి ప్రత్యేక అభినందలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల చైర్మన్ పురుషోత్తం రెడ్డి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకల ఆస్పత్రిగా మార్చాలి...

– మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందించిన సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

– సానుకూలంగా స్పందించిన మంత్రి



**హన్మకొండ, సెప్టెంబర్23(ప్రజా జ్యోతి):**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకల ఆసుపత్రిగా మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి వినతి పత్రం అందించారు. బిక్షపతి ఇచ్చిన వినతి పత్రానికి సానుకూలంగా స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి మాట్లాడుతూ జనాభా నిరంతరం ఎక్కువవుతున్న తరుణంలో రోడ్డు ప్రమాదాలకు గురై అత్యవసర చికిత్స అందక గంటల వ్యవధిలో చనిపోతున్నారు అన్నారు. ఈ ప్రాంతం మూడు ఉమ్మడి జిల్లా కేంద్రాలకు మధ్య ఉన్న ప్రాంతం అభివృద్ధికి నోచుకోక వెనక బాటుతనానికి గురై అనారోగ్యానికి గురవుతున్న ప్రజలకు వైద్యం అందించేందుకు వంద పడకల ఆసుపత్రిని ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలొ మండల కార్యదర్శి రాములు, కర్రే లక్ష్మణ్, బి. సంతోష్, వెంకటరమణ, మరి శ్రీనివాస్, విజయ్, రాజ్ కుమార్, తండముండయ్య, కొట్టేపాక రవి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ జన్మదిన సందర్భంగా ఉచిత ఆరోగ్య శిబిరం.

**దామెర, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి :**

హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదేళ్ళ గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించు సేవ పక్వాడ (సేవ పక్షం) కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ పరకాల నియోజకవర్గ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు తో కలిసి ప్రారంభించారు. రోగులను పరీక్షించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ హనుమకొండ రెడ్ క్రాస్ డాక్టర్లు డా. జి. కిషన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్, భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, యాదగిరిరావు, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు




బత్తుల సుమంత్, బూత్ అధ్యక్షులు డెంగు నవీన్, ననబోయిన శ్రీనివాస్ రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, అరువ గంగాధర్, మాందాటి శ్రీకాంత్, పోచాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనకు సత్వర చర్యలు చేపట్టాలి..

-పరకాల ఎమ్మెల్యే రేవూరి.
-జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో సమావేశం.
-పాల్గొన్న హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి :



పరకాల నియోజకవర్గ పరిధిలో యువతకు, మెగా టెక్స్టైల్ పార్కు కోసం భూములిచ్చిన వారికి ఉపాధి కల్పించేందుకు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో పరకాల నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్ మేళా, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో సంగెం, గీసుకొండ తో పాటు ఇతర మండలాల స్థానికులకు ఉపాధి కల్పన, తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు టెక్స్టైల్ పార్కు కోసం భూములు ఇచ్చిన వారి నుండి మొత్తం 3836మంది ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారికి వివిధ సంస్థలలో ఉపాధి కల్పనకు పూర్తిస్థాయి నివేదికను అధికారులు రూపొందించాలన్నారు. ఉపాధి కల్పనపై రెండు జిల్లాల కలెక్టర్లు, అధికారులు కృషి చేయాలన్నారు. వివిధ పరిశ్రమల్లో విడతల వారిగా ఉపాధిని కల్పించాలన్నారు. 18 నుండి 35 ఏళ్ల వయసు వారికి ముందుగా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆ తదుపరి మిగతా వయసుల వారికి ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వివిధ ఉపాధి అవకాశాలకు వచ్చిన దరఖాస్తులలో అర్హతలను ముందుగా పరిగణనలో తీసుకుని వారి జాబితాను సిద్ధం చేస్తే వివిధ సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మార్గం సుగమమౌతుందన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ టెక్స్టైల్ పార్కులో ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సెట్విన్ ఎండి మన్మోహన్, పరిశ్రమలు, ఉపాధి కల్పన, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సహకార సొసైటీల బలోపేతానికి కృషి..

- ఋణమాఫీ కానీ రైతులు అధైర్య పడొద్దు
- 15 రోజుల్లో మాఫీ జరిగేలా చొరవ తీసుకుంటా
- ఫామ్ హౌస్ లో ఉండే ముఖ్యమంత్రి కాదు రేవంత్ రెడ్డి
- ప్రజల మధ్య ఉంటూ రాష్ట్ర అభివృద్ధికి నిత్యం కృషి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

హన్మకొండ, సెప్టెంబర్23(ప్రజా జ్యోతి):



సహకార సొసైటీల బలోపేతానికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం హసన్పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదాం,సీవీసీ సెంటర్ను అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వివిధ కారణాలతో రుణమాఫీ కాని రైతులు అధైర్య పడద్దని 15 రోజుల్లో అర్హత ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరిగేలా తను కృషి చేస్తానని అన్నారు. గత ముఖ్యమంత్రి లాగా ఫామ్ హౌస్ లో పడుకునే ముఖ్యమంత్రి కాదు రేవంత్ రెడ్డి నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. అలా చేసినప్పటికీ కొందరు పనికట్టుకొని విమర్శలు చేస్తున్నారని అలాంటి వారి విమర్శలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అనేక పనులను చేపించానని త్వరలో మంత్రుల చేతుల మీదుగా వాటి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్,వైస్ చైర్మన్ రాజ్ కుమార్ గౌడ్,స్థానిక కార్పొరేటర్ రవి నాయక్, డిసిఓ నీరజ,పాక్స్ చైర్మన్లు హరికృష్ణ, గోపాల్ రెడ్డి,రాజేష్ ఖన్నా, డిసిబి డైరెక్టర్ జగన్ మోహన్ రావు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి,మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన,మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు,మాజీ పాక్స్ చైర్మన్ అనిల్ రెడ్డి,పాక్స్ డైరెక్టర్లు రాజు,రేణుకా, అశోక్ యాదవ్, జైపాల్ రెడ్డి,రవీందర్, కల్యాణి,రాజకోటి,గణేష్, శారదా,జనార్ధన్ నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలి.

-ప్రజావాణిలో 139 వినతులు.
-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి :



ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రజావాణిలో వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించే విధంగా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 139 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డీఆర్వో వై. వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె. నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..



పరకాల, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి :

నడికూడ మండలం పులిగిళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి విడుదలైన 15 లక్షల రూపాయలతో చేపట్టినటువంటి అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలందరికీ సమక్షంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు , ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తగూడెం వాసికి మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రెన్ సంస్థ చేయూత.



హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి.

కొత్తగూడెంకి చెందిన గౌతమ్ (14) చాలా రోజులు నుండి తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్నారు. గౌతమ్ తల్లితండ్రులు మమత హాస్పిటల్ లోని డాక్టర్ ని సంప్రదిస్తే, పాంక్రియాస్ మీద గడ్డ (ట్యూమర్) ఉంది ఆపరేషన్ చేసి తొలగించాలి లేదంటే ప్రమాదం అని చెప్పారు. గౌతమ్ తల్లితండ్రుల ఆర్థిక పరిస్థితి బాగా లేక ఆపరేషన్ చేయించలేని పరిస్థితులో ఉన్నారనే విషయం తెలుసుకున్న మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ వారు ముందుకు వచ్చి అతనికి మమత హాస్పిటల్ లో ఆపరేషన్ మరియు మందులకు అలాగే ఆపరేషన్ తరువాత నిత్యావసర వస్తువులు ఇచ్చారు. వీటన్నిటికీ మొత్తం ఖర్చు 15700 రూపాయలను సంస్థ వారు గౌతమ్ కుటుంబానికి ఇచ్చి వారిని ఆదుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ వారు మాట్లాడుతు , తల్లితండ్రులు లేని పిల్లలు , ఇలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి సహాయం చేస్తాం అని ఈ సంస్థ ప్రతినిధులు లకేష్,మహేష్ తెలిపారు. తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని అందుకోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 8790005140 ,www.manushhoc.org..అని తెలిపారు.

